అనకాపల్లి పట్టణం, కొత్తూరు, న్యూస్‌టుడే: ఒక వ్యక్తి చెట్టు మీద నుంచి పడిపోయాడు.. బొడ్డు కింద భాగం అంతా పనిచేయకపోవడంతో మంచానికే పరిమితమయ్యాడు. తన వద్ద ఉన్న డబ్బుతో వైద్యం చేయించుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది. రెండేళ్ల నుంచి మంచానికే పరిమితమైన వ్యక్తికి రూ.10,60,208 అందించి ఔదార్యాన్ని చాటారు ఏఎంఏఎల్ కళాశాలకు చెందిన విద్యార్థులు. ఎస్.రాయవరం మండలం కాపుల వాతాడకు చెందిన దమ్ము శివ కొబ్బరి చెట్టు ఎక్కి బొండాలు తీస్తూ జీవనోపాధి పొందేవాడు. 2018 నవంబరులో ప్రమాదవశాత్తూ జారి కిందపడ్డాడు. నడుం కింది భాగం దెబ్బతింది. భార్య, ఏడేళ్ల బాబు, ఐదేళ్ల పాపతో జీవనం భారంగా మారింది. ఏఎంఏఎల్ కళాశాల డిగ్రీ చివరి సంవత్సరం పరీక్షలు రాసిన ఏసుబాబు, ఫణి, సుజాత, కృప, నర్సింహారావులు విషయం తెలుసుకుని గత నెల 23న కాపుల వాతాడ వెళ్లారు. శివ పరిస్థితిని చూసి చలించి తమ వద్ద ఉన్న రూ.3 వేలు ఇచ్చారు. శివ దుస్థితిపై వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేశారు. దాతలు, విద్యార్థులు స్పందించడంతో రూ.10,60,208 సమకూరగా.. ఆ మొత్తాన్ని శివ బ్యాంకు ఖాతాలో జమ చేశారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందలేదని, అధికారులు స్పందించి పింఛన్ మంజూరు చేయాలని శివ కోరారు.



శివతో విద్యార్థుల బృందం

# బాధితుడికి ఆర్థిక సాయం

**తుమ్మపాల:** విద్యార్థి స్థాయి నుంచే సేవాభావం పెంపొం దిస్తున్న కొత్తూరు ఏఎంఏఎల్ కళాశాలలోని రూ.10 సేవా సంస్థను పలువురు అభినందిస్తున్నారు. ఎస్.రాయవరం మండలం వాకాడ గ్రామానికి చెందిన దమ్ము శివ రెండేళ్ల క్రితం ఓ చెట్టు నుంచి పడి రెండు కాళ్లు కోల్పోయాడు. దీం తో నిస్సాహాయ స్థితిలో ఉన్న వీరు ఏఎంఏఎల్ కళాశాల రూ.10 సేవాసంస్థను ఆశ్రయించారు. కళాశాల విద్యార్థి లోకం స్పందించి రూ.10,68,208 నగదు బాధితుడికి అం దించింది.

## నిరుపేద వైద్యానికి కాలేజీ విద్యార్థులు రూ.10.6 లక్షల సాయం

**కొత్తూరు:** ఎస్.రాయవరం మండలం వాకాడ గ్రామానికి చెందిన దమ్ము శివ వైద్య సేవల కోసం ఏఎంఏఎల్ కళాశాల విద్యార్థులు రూ.10.6 లక్షలు అందజేశారు. చెట్టు మీద నుంచి జారిపడి రెండు కాళ్లు కోల్పోయిన శివ వైద్యం కోసం విద్యార్థులు, సాయానికి పది వేలు సేవా సంస్థ ప్రతినిధులు దాతల ద్వారా ఈ మొత్తాన్ని సేకరించారు. కళాశాల పాలక మండలి అధ్యక్షుడు మంగరాజు, కరస్పాండెంట్ శ్రీనివాసరావు వారిని అభినందించారు.

WORLD AIDS DAY 01.12.2020





Anakapalle
Police S
Pj med
Google
Unnamed Road, AMAL College, Anakapalle, Andhra Pradesh 531001, India
Anakapalle
Andhra Pradesh
India
2020-12-01(Tue) 11:46(AM)
27°C
81°F

## ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా

## కళాశాల విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమం



అనకాపల్లి జిల్లా వాణి ప్రతినిధి స్థానిక ఏ.ఎం.ఏ.ఎల్ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ మరియు ఎన్. ఎస్. ఎస్, ఎన్.సి.సి ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా అనకాపల్లి ఎన్టీఆర్ గవర్నమెంట్ హాస్పిటల్ పి. పి.టి.సిటి కౌన్సిలర్ వి. ప్రసాద్ రాజు మరియు ఐ.సి.టి సి కౌన్సిలర్ ఎస్.ఆదినాయుడు కళాశాల విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన పట్ల ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డా.ఎం. హరిబాబు వారిని సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కాలేజ్ సూపరింటెంట్ పి.అనురాధ, ఎన్. ఎస్ .ఎస్ ఆఫీసర్ బి.ఎం.వి.పి నాయుడు మరియు ఎన్.సి.సి %ం% ఎన్. ఎస్ .ఎస్ అధికారులు, అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎయిడ్స్‌పై అవగాహన పెరగాలి



రోగులకు న్యూట్రిన్ ఫుడ్ అందిస్తున్న వెంకటేశ్వరరావు



ప్రసాద్‌రాజు, ఆదినాయుడులను సత్కరిస్తున్న అధ్యాపకులు

**అనకాపల్లిటౌన్:** పట్టణంలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం నిర్వహించారు. ఎన్టీఆర్ వైద్యాలయం సూపరింటెండెంట్ పి.శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వ్యాధి సోకిన రోగికి ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు ప్రభుత్వ పింఛన్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఎయిడ్స్ సెంటర్ నోడల్ అధికారి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా రోగులకు న్యూట్రిన్ ఫుడ్ పంపిణీ చేశారు. ఏఆర్‌టీ సెంటర్ సీనియర్ మెడికల్ అధికారిణీ ప్రియదర్శిని, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. నర్సింగరావుపేట శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ వైద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వైద్యుడు నాయుడు మాట్లాడుతూ నైతిక విలువలు కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

**తుమ్మపాల:** కొత్తూరు ఏఎంఏఎల్ కళాశాల ఆవరణలో మంగళవారం ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఏరియా ఆస్పత్రి నుంచి పీపీటీసీటీ కౌన్సిలర్ ప్రసాద్‌రాజు, ఐసీటీసీ కౌన్సిలర్ ఆదినాయుడులు హాజరై విద్యార్థులతో ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయించారు. అంతకుముందు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ హరిబాబు ప్రసాద్‌రాజు, ఆదినాయుడులను సత్కరించారు.

DISTRIIBUTION NAPKINS – 05.12.2020




S WAITING ROOM
COLLEGE, AN
WOME
POWER
CELL

సాక్షి విశాఖపట్నం
ఆదివారం । 6 । డిసెంబర్ । 2020

# తరగతుల నిర్వహణపై అవగాహన



మాట్లాడుతున్న ప్రభాకరరావు

**తుమ్మపాల:** అనకాపల్లి మండలం తుమ్మపాల జిల్లా పరిషత్ పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో తరగతులు నిర్వహిస్తున్న అంశాలపై విద్యాశాఖ చేసిన పలు సూచనలు ప్రధానోపాధ్యాయుడు ఎన్.ప్రభాకరరావు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు శానిటైజర్ల పంపిణీ



శానిటైజర్లు అందిస్తున్న సామ్రాజ్యం

**తుమ్మపాల:** ఏఎంఏఎల్ కళాశాల మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినులకు శనివారం శానిటైజర్, రుమాళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల మహిళా సాధికారిత విభాగం కన్వీనర్ కె.సామ్రాజ్యం, సూపరింటెండెంట్ పి.అనురాధ సుమారు 150 మందికి అందజేశారు. కరోనా నేపథ్యంలో విద్యార్థులు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని వారు సూచించారు.

SWATCH BHARATH – 05.12.2020





NSS VOLUNTEERS DISTRIBUTION FOOD TO ORPHANS – 06.12.2020



VISITED VENKUPALEM AND PLANTATON ON THE OCCASION WORLD HUMANS RIGHTS DAY – 10.12.2020



Scanned with CamScanner



ఏఎంఏఎల్ కళాశాల లోని ఎన్ఎస్ఎస్ యూనిట్లు 2, 3 విభాగం వారు వెంకుపాలెం గ్రామంలో గల హృదయ శాంతి వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. వృద్ధులకు కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ యం. హరిబాబు చేతుల మీదుగా పండ్లు, కోడిగుడ్లు, పాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అదికారి బి.ఎం.వి.పి.నాయుడు, ఎన్‌సీసీ అధికారులు డి. జగదీష్, ఎ.ఎస్.ఎన్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌లీడర్, అనకాపల్లి

## ప్రతి ఒక్కరూ వృద్ధులను ఆదరించాలి

అనకాపల్లి టౌన్ డిసెంబర్ 11 ప్రభా న్యూస్: మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఏ ఎం ఏ ఎల్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్లు 2,3 విభాగం వారు వెంకుపాలెం గ్రామంలో గల హృదయ శాంతి వృద్ధాశ్రమాన్ని శుక్రవారం సందర్శించారు. అక్కడ ఉన్న వృద్ధులకు కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా,, యం. హరిబాబు చేతుల మీదుగా పండ్లు, కోడిగుడ్లు, పాలు అందించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లా డుతూ



ప్రస్తుత పరిస్థితుల్లో వృద్ధులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అదికారి బి.ఎం.వి.పి.నాయుడు, ఎన్‌సీసీ అధికారులు డి. జగదీష్, ఎ.ఎస్.ఎన్.మూర్తి పాల్గొన్నారు.

## వృద్ధులకు పండ్లు, పాలు పంపిణీ

**కొత్తూరు:** వెంకుపాలెం హృదయశాంతి వృద్ధాశ్రమంలో శుక్రవారం వృద్ధులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఏఎంఏఎల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.హరిబాబు వీటిని పంపిణీ చేశారు. ఎన్ఎస్ఎస్ అధికారి బీఎం వీపీ నాయుడు, ఎన్‌సీసీ అధికారులు జగదీశ్, ఏఎస్ఎన్ మూర్తి పాల్గొన్నారు.

# సేవలతోనే జన్మకు సార్థకత



మాట్లాడుతున్న ఏఎంఏఎల్ కళాశాల ప్రిన్సిపాల్ హరిబాబు

**తుమ్మపాల:** సేవా దృక్పథంతో పలువురికి సేవ చేసినప్పుడే జన్మకు సార్థకత లభిస్తుందని ఏఎంఏఎల్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.హరిబాబు పేర్కొన్నారు. మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో వెంకుపాలెం హృదయశాంతి వృద్ధాశ్రమంలో కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం వృద్ధులకు కోడిగుడ్లు, పాలు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్-2, 3 అధికారి బీఎం వీపీ నాయుడు, ఎన్సీసీ అధికారి డి.జగదీష్ పాల్గొన్నారు.


A.M.A.L. COLLEGE
Anakapalle
Unnamed Road, AMAL College, Anakapalle, Andhra Pradesh 531001, India
Anakapalle
Andhra Pradesh
India
2020-12-10(Thu) 12:37(PM)
30°C
86°F
148
Google


AMAL COLLEGE
Anakapalle
"Not Me But You"
Unnamed Road, AMAL College, Anakapalle, Andhra Pradesh 531001, India
Anakapalle
Andhra Pradesh
India
2020-12-10(Thu) 12:40(PM)
30°C
86°F
Google


Unnamed Road, AMAL College, Anakapalle, Andhra Pradesh 531001, India
Anakapalle
Andhra Pradesh
India
2020-12-10(Thu) 01:02(PM)
30°C
86°F
Anakapal
Police
Google
"Not Me But You"

# మానవ హక్కులు అందరికీ సమానమే

**అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే:** సమాజంలో మానవ హక్కులు అందరికీ సమానమేనని డైట్ కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్. నరసింహం పేర్కొన్నారు. గురువారం మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

**నర్సీపట్నం:** కేంద్ర ప్రభుత్వం ముందెన్నడూ లేనివిధంగా మానవ హక్కులను హరిస్తోందని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు సూర్యప్రభ ఆరోపించారు. సీఐటీయూ కార్యాలయంలో మానవహక్కుల దినోత్సవం నిర్వహించారు.

**మునగపాక:** స్థానిక నేషనల్ జూనియర్ కళాశాలలో మండల పరిషత్తు సూపరింటెండెంట్ రవికుమార్ మానవ హక్కుల గురించి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో కళాశాల కరస్పాండెంట్ బి.మహేష్, డైరెక్టరు బొడ్డేడ శంకరరావు, బాల సంజీవరావు పాల్గొన్నారు.

**కొత్తూరు (అనకాపల్లి):** ఏఎంఏఎల్ కళాశాలలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ గెల్లా జయబాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరిబాబు ప్రారంభించారు. కళాశాల, ఆవరణ, రహదారుల్లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ మానవహక్కుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ముందుగా మొక్కలు నాటారు. పర్యావరణాన్ని కాపాడుకోవడానికి అధిక సంఖ్యలో మొక్కలు నాటడం ఒకటే సరైన ప్రత్యామ్నాయం అన్నారు. మన హక్కులను కాపాడుకుంటూనే, ఇతర హక్కులకు భంగం కలగకుండా చూడాలని వారు కోరారు.

**అరకులోయ పట్టణం:** మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా శరభగుడ హౌసింగ్ కాలనీలో మహిళలకు అవగాహన సదస్సు జరిగింది. వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలన్న డిమాండుతో ఆందోళన చేస్తున్న రైతులకు మద్దతు పలికారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ప్రభావతి, కృష్ణకుమారి పాల్గొన్నారు.



ఏఎంఏఎల్ కళాశాలలో మొక్కలు నాటుతున్న అధ్యాపకులు

# మొక్కలతోనే పర్యావరణం



**మొక్కలు నాటుతున్న ప్రిన్సిపల్ జయబాబు తదితరులు**

**తుమ్మపాల:** కొత్తూరులోని ఏఎంఏఎల్ కళాశాలలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్-2 ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ జి.జయబాబు కళాశాల ఆవరణలో మొక్కలు నాటి నీళ్లు పోసారు. కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పెంచాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్.ఎం.హరిబాబు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

CLEAN AND GREEN – 12.12.2020



AWARENESS PROGRAMM ON TRAFFIC RULES - 22.12.2020









Scanned with CamScanner

## మత్తు పదార్థాల వ్యతిరేక వారోత్సవాలు

తుమ్మపాల: కొత్తూరు ఏఎంఏఎల్ కళాశాలలో అనకాపల్లి టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వ్యతిరేక వారోత్సవాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి.జయబాబు మాట్లాడుతూ ఒకప్పుడు ప్రకృతిసిద్ధమైన వనరులు మందులుగా ఉపయోగపడితే.. ఇప్పుడు మత్తు కోసం యువత వినియోగించడం బాధాకరమన్నారు. ఏఎస్ఐ రాములమ్మ మాట్లాడుతూ విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిసలై బాల్యాన్ని కోల్పోతున్నారన్నారు. కార్యక్రమంలో ఆస్క ఇంజనీరింగ్ కళాశాల వసంత రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.హరిబాబు, సూపరింటెండెంట్ అనురాధ, మహిళా పోలీసు శిరీష పాల్గొన్నారు.

ON THE OCCASION OF SAVITHRIBHAI PULE JAYANTHI VISIT OLD AGE HOME 02.01.2021




A.M.A.L. COLLEGE ANAKAPALLE
WOMEN EMPOWERMENT CELL
Unnamed Road, Andhra Pradesh 531001, India
Andhra Pradesh
India
2021-01-02(Sat) 02:39(PM)
28°C
82°F
Cwm Church
Venkupalem
Old Age Home
Google


A.M.A.L.COLLEGE, ANAKAPALLE
WOMEN EMPOWERMENT CELL
Name of The Programme : Role of Girl Students in the Present Society
Resource Person :
Programme Co-ordinator
J.SAMBRAJYAM
IQAC Co-ordinator
Dr. P.VenkataSudhakar
IQAC Chairman


A.M.A.L.
SCHEME
NATIONAL
(NSS)
Programme

## వృద్ధులకు శాలువాల పంపిణీ

**కొత్తూరు:** సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వృద్ధులకు చీరలు, శాలువాలు పంపిణీ చేశారు. ఏఎంఏఎల్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.హరిబాబు. ప్రిన్సిపాల్ డాక్టర్ జయబాబు, జె.సామ్రాజ్యం అందజేశారు.

SANKRANTHI SAMBARAALU - 12.01.2021






A.M.A.L.COLLEGE, ANAKAPALLE
WOMEN EMPOWERMENT CELL
HAPPY PONGAL


A.M.A.L.COLLEGE, ANAKAPALLE




DEPARTMENT OF MATHEMATICS
A.M.A.L. COLLEGE
ANAKAPALLE
NATIONAL SERVICE SCHEME
(NSS) UNIT
B.M.V.P.Naidu

NATIONAL YOUTH DAY SWAMY VIVEKANANDA SWAMY JAYANTHI – 12.01.2021






# ఆదర్శ పురుషుడు వివేకానందుడు



కశింకోటలో స్వామి వివేకానందకు నివాళి



ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందిస్తున్న విష్ణుమూర్తి, సత్యవతి

**తుమ్మపాల:** వివేకానందుడు ఆదర్శ పురుషుడని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని సీతానగరం గ్రామంలో వివేకానందుని విగ్రహాన్ని మంగళవారం ఆవిష్కరించారు. కొత్తూరు ఆస్క కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ వసంతరాజేంద్రప్రసాద్ స్వామి వివేకానందుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కోడూరు గ్రామంలో హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో వివేకానందుని జయంతి వేడుకలు జరిగాయి. సంస్థ వ్యవస్థాపకుడు శ్రీను స్వామి వివేకానందుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొత్తూరు ఏఎంఏఎల్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ఎం.హరిబాబు విద్యార్థులకు వివేకానందుని జీవిత విశేషాలు వివరించారు.

**కశింకోట మండలంలో..**

కశింకోట: కశింకోటలో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టాఫీసు వీధిలోని వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివేకానంద విజ్ఞాన పరిషత్ గౌరవాధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, వీహెచ్‌పీ ప్రతినిధి శిష్టి అప్పారావు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ సిదిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు. తాళ్లపాలెంలో కూడా వివేకానంద జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పొన్నగంటి అప్పారావు పాల్గొన్నారు.

**విద్యాసంస్థల్లో..**

**అనకాపల్లి:** డాక్టర్ హిమశేఖర్ కళాశాలలో వివేకానంద జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కె.జనార్దన్, ప్రిన్సిపాల్ కె.రమేష్ పాల్గొన్నారు. గవరపాలెం నవోదయ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో స్వామి వివేకానంద 158వ జయంతి నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ కాండ్రేగుల అచ్చియ్యమ్మ వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ కొయిలాడ శివాజీ పాల్గొన్నారు.

**మహోన్నతుడు వివేకానందుడు**

**అనకాపల్లి:** భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు తెలియజేసిన మహోన్నత వ్యక్తి శ్రీ స్వామి వివేకానంద అని వివేకానంద చారిటబుల్ ట్రస్టు చైర్మన్ విష్ణుమూర్తి, సత్యవతమ్మ అన్నారు. వివేకానందనగర్‌లో వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సాయికుల్వంత్ సహకారంతో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. టి.శరణ్య, ఎస్.పూజిత, ఎ.సోని, శ్యామలకు ముగ్గుల పోటీల్లో బహుమతులు లభించాయి.

CLEAN AND GREEN PROGRAM – 22.01.2021



124$^{TH}$NETHAJI JAYANTHI – 23.01.2021







Christ Church
Anakapalle Police St
AMAL COLLEGE
Sai Baba temple
Google
Unnamed Road, AMAL College, Anakapalle, Andhra Pradesh 531001, India
Anakapalle
Andhra Pradesh
India
2021-01-23(Sat) 12:07(PM)
28°C
82°F


A.M.A.L. College, Anakapalle
National Service Scheme (NSS)
Unit: II
Christ Church
Anakapalle Police St
AMAL COLLEGE
Sai Baba temple
Google
Kundram Rd, AMAL College, Anakapalle, Andhra Pradesh 531001, India
Anakapalle
Andhra Pradesh
India
2021-01-23(Sat) 11:36(AM)
28°C
82°F




# నేతాజీ త్యాగాలను మరవొద్దు

## సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలు

**కొత్తూరు(అనకాపల్లి), నెహ్రూచౌక్, న్యూస్‌టుడే:** జిల్లాలోని పలు గ్రామాల్లో శనివారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు. సత్యనారాయణపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి శ్రావణి, తల్లి దండ్రుల కమిటీ ఛైర్మన్ కోన రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనకాపల్లి రింగ్‌రోడ్డులోని నేతాజీ విగ్రహానికి సీపీఐ నాయకులు తదితరులు నివాళులు అర్పించారు. పట్టణంలో ఉడ్‌పేట హ్యాపీకిడ్స్ పాఠశాలలో పరాక్రమ దివాస్ వేడుకలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ శీశెట్టి గిరీష్‌కుమార్, ప్రిన్సిపల్ సునీత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఏఎంఏఎల్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ గెల్లా జయబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పథక అధికారులు డాక్టర్ ఎం.హరిబాబు తదితరులు పాల్గొన్నిమొక్కలు నాటారు.

**చోడవరం/ పట్టణం, న్యూస్‌టుడే:** స్టీల్ ప్లాంట్ విశ్రాంత ఫైనాన్స్ మేనేజర్ పల్లె పాలబాబు లక్ష్మీవరం, చోడవరం ప్రేమసమాజంలో శనివారం నేతాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ప్రేమ సమాజంలో వృద్ధులకు, అనాథ పిల్లలకు దుప్పట్లు, దుస్తులు, పండ్లు పాలబాబు దంపతులు పంపిణీ చేశారు. అన్నవరంలో గణేష్ డిఫెన్స్ అకాడమి డైరక్టర్ పుల్లేటి గణేష్ ఆధ్వర్యంలో నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నెహ్రూ యువ కేంద్రం వాలంటీరు ప్రసన్న, లలిత, ప్రకాష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

**కశింకోట:** స్థానిక అగ్రహారం వీధి, తాళ్ల పాలెంలో భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేశ్వరరావు, అప్పారావు తదితరులు నేతాజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**మాడుగుల:** సుభాస్ చంద్రబోస్ సంఘం ఆధ్వర్యంలో మాడుగులలో నేతాజీ జయంతి వేడుకలు జరిగాయి. సంఘ వ్యవస్థాపకుడు దంగేటి సూర్యారావు, నాయకులు పైడినాయుడు, పరమేశ్వరరావు



అనకాపల్లిలో విద్యార్థుల ర్యాలీ

శ్రీనివాసరావు తదితరులు నివాళులర్పించారు. నన్నయ్య వర్సిటీ విశ్రాంత ఉప కులపతి ముర్రు ముత్యాలనాయుడు కె.కోటపాడులోని అయ్యన్న విద్యాసంస్థల్లో జ్యోతి వెలిగించి నేతాజీకి నివాళులర్పించారు.

**అరకులోయ పట్టణం, పాడేరు:** అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నేతాజీ చిత్రపటానికి ప్రిన్సిపల్ చంద్రమౌళి పూలమాల వేసి నివాళులర్పించారు. పాడేరు డిగ్రీ కళాశాలలో నేతాజి జయంతి వేడుకలు జరిగిపారు.

**బుచ్చెయ్యపేట:** తహసీల్దారు కార్యాలయం, రాజాం గ్రామంతోపాటు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమాలు జరిగాయి. నేతాజీ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### చికెన్ ధరలు

**బ్రాయిలర్ (బ్యాగ్):** లైవ్: 75; డ్రెస్డ్: 120; స్కిన్‌లెస్: 130.
**వెన్‌కాబ్:** ఫారం గేటు ధర: 68; లైవ్: 90; డ్రెస్డ్: 131; స్కిన్‌లెస్: 149. (కిలోకి- రూపాయలలో)

(c) eenadu

# ఘనంగా నేతాజీ జయంతి

**అనకాపల్లి/అనకాపల్లి టౌన్/కశింకోట/తుమ్మపాల:** అనకాపల్లి పట్టణంలోని డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 124వ జయంతి వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.నర్సింగరావు నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

రింగ్‌రోడ్డు రైల్వేస్టేషన్ వద్ద నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. నేతాజీ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు డి.కనకరాజు, ఉపాధ్యక్షుడు ఎంఎం.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**సీపీఐ, అమ్‌ఆద్మీ పార్టీల ఆధ్వర్యంలో..**

రింగ్‌రోడ్డులో సీపీఐ, అమ్‌ఆద్మీ పార్టీల ఆధ్వర్యంలో శనివారం నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కోన లక్ష్మణ, వైఎస్.భద్రం తదితరులు పాల్గొన్నారు.

**కశింకోటలో..**

కశింకోట పోస్టాఫీసు వీధిలోని చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వివేకానంద విజ్ఞాన పరిషత్ గౌరవాధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.ఎం.నాయుడు తదితరులు పాల్గొన్నారు. తాళ్లపాలెంలో బోస్ చిత్ర పటానికి బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పొన్నగంటి అప్పారావు తదితరులు నివాళులర్పించారు.

**ఏఎంఏఎల్ కళాశాలలో..**

అనకాపల్లి మండలం ఏఎంఏఎల్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ 125వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ జి.జయబాబు, చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఈసీ రాష్ట్ర కార్యదర్శి గోవిందరాజులు హాజరయ్యారు.

NATIONAL GIRL CHILD DAY 24.01.2021







A.M.A.L College
A.M.A.L COLLEGE, ANAKAPALLE
P.G. DEPARTMENT OF CHEMISTRY
A.M.A.L. College, Anakapalle
National Service Scheme (NSS)
Christ Church
Anakapalle
AMAL COLLEGE
Sai Baba temple
Google
Unnamed Road, AMAL College, Anakapalle, Andhra Pradesh 531001, India
Anakapalle
Andhra Pradesh
India
2021-01-23(Sat) 12:38(PM)
29°C
84°F


A.M.A.L. College, Anakapalle
National Service Scheme (NSS)
Christ Church
Anakapalle Police S
AMAL COLLEGE
AMAL
Sai Baba temple
Google
Unnamed Road, AMAL College, Anakapalle, Andhra Pradesh 531001, India
Anakapalle
Andhra Pradesh
India
2021-01-23(Sat) 12:39(PM)
29°C
84°F

# ఘనంగా బాలికల దినోత్సవం




ఏఎంఏఎల్ కళాశాల ఎన్‌సీసీ, ఆర్మీ విభాగం ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ ఆర్మీ సీనియర్ వింగ్ బాలికల క్యాడెట్లకు కళాశాల సూపరింటెండెంట్ అనూరాధ స్వీట్లు పంపిణీ చేశారు. అనూరాధ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో చక్కగా రాణిస్తున్నారని వారిని వీరంతా ఆదర్శంగా తీసుకోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు దాడి జగదీశ్వరరావు, ఏఎస్ఎన్ మూర్తి, 120 ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు. **-న్యూస్‌లీడర్, అనకాపల్లి టౌన్**

---

# ఏఎంఏఎల్ కాలేజీలో...




**అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్, జనవరి 24 :** ఏఎంఏఎల్ కళాశాల పీజీ, కెమిస్ట్రీ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 23న జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ జయబాబు మాట్లాడుతూ బాలికలు ఎంతమాత్రం తక్కువ కాదని, చరిత్రలో ఒక రుద్రమదేవి, ఒక ఝాన్సీలక్ష్మీబాయి, ఒక ఇందిరాగాంధీ, ఒక కల్పనా చావలాను ఆదర్శంగా తీసుకొని దేశానికి సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.హరిబాబు, పి.అనూరాధ, ఎ.సూరిబాబు, పి.కామేష్, కె.జ్ఞానేశ్వరి, లీలావతి, నాగలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

**కొత్తూరు:** ఏఎంఏఎల్ కళాశాలలో జాతీయ బాలికా దినో త్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జయబాబు ధీర వనిత చరిత్రను విద్యార్థినులకు వివరించారు. అలాగే, ఎన్‌సీసీ ఆర్మీ విభాగం విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. వైస్ ప్రిన్సిపాల్ హరిబాబు, సూపరింటిండెంట్ అనురాధ, ఎన్‌సీసీ ఆఫీసర్లు కెప్టెన్ దాడి జగదీశ్వరరావు, లెఫ్టినెంట్ ఎ.ఎస్.ఎన్.మూర్తి పాల్గొన్నారు.

## ఆడపిల్లలను కాపాడకపోతే భవిష్యత్తు దుర్భరం

**నెహ్రూచౌక్ (అనకాపల్లి):** ఆడపిల్లలను కాపాడుకోకపోతే భవిష్యత్తు దుర్భరం అవుతుందని అనకాపల్లి, కశింకోట మండలాల విద్యాశాఖాధికారి దివాకర్ పేర్కొన్నారు. గవరపాలెంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. నాంది ఫౌండేషన్ ప్రతినిధి జ్యోతి, న్యాయవాది లక్ష్మి, బాలికలు పాల్గొన్నారు.

**కొత్తూరు (అనకాపల్లి):** అనకాపల్లి ఏఎంఏఎల్ కళాశాలలో ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో బాలికా దినోత్సవం నిర్వహించారు. కళాశాల పర్యవేక్షకురాలు పి.అనూరాధ చేతులమీదుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్‌సీసీ అధికారులు కెప్టెన్ దాడి జగదీశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ గెల్లా జయబాబు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.హరిబాబు పాల్గొన్నారు.

**చింతపల్లి:** బాలికల హక్కులను పరిరక్షించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేయాలని ఐసీడీఎస్ పీవో శ్రీగౌరి అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా అన్నవరంలో అవగాహన కల్పించారు.



మొక్కలు నాటుతున్న పర్యవేక్షకురాలు అనూరాధ

GANDHI VARDHANTHI – 30.01.2021






# ఏఎంఏఎల్ కళాశాలలో...




ఏఎంఏఎల్ కళాశాలలో మహాత్మాగాంధీ 73వ వర్ధంతిని పురస్కరించుకుని జాతిపిత విగ్రహానికి కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.హరిబాబు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్ర్యసాధనకు జాతిపిత చేపట్టిన ఉద్యమాలు, గాంధీజీ సిద్ధాంతాలు, ఆశయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆస్క్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసంత రాజేంద్రప్రసాద్, ఎన్ఎస్ఎస్ అధికారులు డీడబ్ల్యూజే.విక్టర్, బీఎంవీపీ.నాయుడు, అధ్యాపకులు ఎన్.శ్యామల, ఏఎస్ఎన్.మూర్తి, పర్యవేక్షకురాలు పి. అనూరాధ, విద్యార్థులు పాల్గొన్నారు.

**– న్యూస్‌లీడర్, అనకాపల్లి**

# గాంధీ మార్గం అనుసరణీయం



**నివాళ**

**ఎస్.రాయవరం, న్యూస్‌టుడే:** సత్యం, అహింస ఆయుధాలుగా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహాయోధుడు మహాత్మాగాంధీ అని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. కొరుప్రోలు క్యాంపు కార్యాలయంలో శనివారం నాయకులతో కలిసి మహాత్మా గాంధీ వర్ధంతి నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. వైకాపా నాయకులు బొలిశెట్టి గోవిందరావు, మధువర్మ, మామిడి చంటి, నూకినాయుడు, ఎం.రమణ, పాండురంగ వర్మ తదితరులు పాల్గొన్నారు.

**నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే:** గాంధీజీ చూపిన అహింసా మార్గంలో యువత నడవాలని ఎంపీ బి.వి.సత్యవతి సూచించారు. ఎంపీ కార్యాలయంలో శనివారం గాంధీ చిత్రపటానికి విద్యార్థులతో కలిసి ఎంపీ పూలమాల వేసి నివాళులర్పించారు. వైద్యుడు విష్ణుమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

**అనకాపల్లి/పట్టణం, కొత్తూరు:** స్థానిక గాంధీబొమ్మ కూడలిలోని విగ్రహానికి ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఏఎంఏఎల్ కళాశాలలో ప్రిన్సిపాల్స్ వసంత రాజేంద్ర ప్రసాద్, గెల్లా జయబాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరి బాబు, పర్యవేక్షకురాలు పి.అనూరాధ గాంధీజీ సేవలను విద్యార్థులకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఐ.ఆర్ గంగాధర్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి దేశానికి ఆయన చేసిన సేవలను ప్రస్తుతించారు.

**పాయకరావుపేట:** పట్టణంలో గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి జగతా



**కొరుప్రోలులో గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే బాబూరావు**

(c) eenadu

142nd Sarojinaidu birth day NATIONAL WOMENS DAY 13.02.2021






## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**కొత్తూరు:** మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలని ఏఎంఏఎల్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ హరిబాబు ఆకాంక్షించారు. స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో సరోజినినాయుడు 142వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. సరోజినినాయుడును ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సూపరింటెండెంట్ అనురాధ, జేకేసీ కో-ఆర్డినేటర్ సుధాకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: మహిళలు మరింత సాధికారికత సాధించి అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి చేరాలని అనకాపల్లి ఏఎంఏఎల్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.హరిబాబు అన్నారు. శనివారం కళాశాలలో సరోజినీ నాయుడు 142వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల మహిళా సాధికారికత విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ, సమావేశాలు నిర్వహించారు. పర్యవేక్షకురాలు పి.అనూరాధ, సమన్వయకర్తలు సామ్రాజ్యం, డాక్టర్ సుధాకర్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

BLOOD DONATION CAMP – 17.02.2021






# ఏఎంఏఎల్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న కళాశాల విద్యార్థులు

**కొత్తూరు:** ఏఎంఏఎల్ కళాశాలలో బుధవారం మెగా రక్తదాన శిబిరం జరిగింది. రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్ఎస్, సాయానికి పది రూపాయలు సంస్థ, ఏఎఎస్ రాజా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 80 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల పాలకమండలి కరస్పాండెంట్ దాడి శ్రీనివాసరావు మాట్లాడుతూ, రక్తదానం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకోవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల పాలకమండలి అధ్యక్షుడు కె.ఎస్.ఎన్.మంగరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జయబాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.హరిబాబు, సూపరింటెండెంట్ పి.అనురాధ, ఎన్ఎస్ఎస్ పీవో నాయుడు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 18 February 2021
https://epaper.andhrajyothy.

WORLD WOMENS DAY 08.03.2021







A.M.A.L College
A.M.A.L COLLEGE, ANAKAPALLE
WOMEN EMPOWERMENT CELL
మహిళా దినోత్సవ










A.M.A.L College






AH45, Kothuru Village, Anakapalle, Andhra Pradesh 531001, India
Anakapalle
Andhra Pradesh
India
2021-03-08(Mon) 04:26(PM)
30°C
86°F
AMAL
COLLEGE
AMAL
కాలేజ్
148
Google



POTTI SRIRAMULU JAYANTHI 16.03.2021









అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. ఎం.హరిబాబు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అతని పట్టుదల, కార్యదీక్ష గురించిన విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డిడబ్ల్యూజె విక్టర్, బీఎంవీపీ నాయుడు, ఐక్యూఏసీ కన్వీనర్ పీవీ సుధాకర్, వరలక్ష్మి, పి.వి.ఎస్.జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

MEDICAL CAMP – 30.03.2021




